క్లుప్తంగా

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కన్నెగంటి ఏసోబు



గురజాల : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర పంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గురజాలకు చెందిన కన్నెగంటి ఏసోబును నియమిస్తూ పంచాయతీ రాజ్ గెస్ట్‌హౌస్‌లో నియామక పత్రం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కన్నెగంటి ఏసోబు మాట్లాడుతూ ఆయనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయివీరారెడ్డి, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, కౌన్సిలర్ కుక్కమూడి అనిల్‌కుమార్, విప్ డీజే నారాయణ తదితరులున్నారు.

బాలల హక్కులు కాపాడాలి

మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు

మాచర్ల: చిన్నారుల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు అన్నారు. పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీలో దళిత బహుజన సేవా సంఘం రాష్ట్ర నాయకులు కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్డు సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్ళూరి అమర్నాథ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1992లో బాలలకు నాలుగు హక్కులు కల్పించటం జరిగిందన్నారు. జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి పొందే హక్కు, చదువుకునే హక్కు లభించాయన్నారు. ఈ సమావేశంలో బాల బాలికల హక్కుల గురించి మున్సిపల్ చైర్మన్ చిన ఏసోబు వివరించారు. 5వ వార్డు కౌన్సిలర్ కలివెల జ్యోతి కిషోర్, పేరుపోగు ప్రసాద్, కళాకారుల బృందం అధ్యక్షుడు బాబు, ఆయా మండలాల ఆర్గనైజర్లు పాల్గొని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గుర్తు తెలియని మహిళ మృతి



పిడుగురాళ్ల: పట్టణ శివారులోని కళ్లం టౌన్‌షిప్ ఎదురుగా పొలాల వద్ద సుమారు 45 ఏళ్ల గుర్తు తెలియని మహిళ ఉరివేసుకొని మృతి చెందినట్లు పట్టణ సీఐ పీవీ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 5 అడుగుల ఎత్తు, చామన ఛాయ, నలుపు, తెలుపు రంగు జుట్టు, క్రీం కలర్ లంగా వంగ గులాబీ రంగుల చున్నీ కట్టుకొని ఉందని తెలిపారు. మెడలో ఎరుపు, తెలుపు రంగుల పూసలదండ, ఎరుపు తెలుపు రంగుల తాయత్తు, కుడిచేతికి పసుపు బిస్కెట్ కలరు దారం కట్టి ఉందని తెలిపారు. ఆమె సుమారు నాలుగు, ఐదు రోజుల క్రితం మృతి చెంది ఉంటుందని రు. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆంజనేయులు తెలిపారు. వివరాలు తెలిసిన వారు 94440796236 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

భూ రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయండి



మాచర్ల: పట్టణంలోని భూ సర్వేను విజయవంతం చేసి ప్రతి ఒక్క ప్రాపర్టీ హక్కుదారుడికి పరిరక్షణ కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జగనన్న భూ రీ సర్వేతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మెప్మా సీఓలు, ఆర్పీలు విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఆయా కార్యక్రమాలను జయప్రదం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు అన్నారు. మంగళవారం మెప్మా కార్యాలయంలో మహిళా సమైఖ్య అధ్యక్షురాలు బూదాల మరియమ్మ, మెప్మా ప్రాజెక్టు స్థానిక మేనేజర్ సుబ్బారావు ఆధ్వర్యంలోని సమావేశంలో కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నో సంక్షేమ పథకాలు మహిళల కోసం చేపడుతుందన్నారు. అందులో భాగంగానే ఏ ఒక్కరూ తమకున్న ప్రైవేటు ఆస్తులు కోల్పోకుండా భూ రీ సర్వే జరిపి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుందన్నారు. సచివాలయాల అడ్మిన్లు, వెల్ఫేర్, వీఆర్వోలకు, ఆర్పీలు సహకరించి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. బ్యాంక్ లింకేజి ఋణాల విషయంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా, ఆరోపణలు రాకుండా చూసుకొని ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందించి వారి మన్ననలు పొందేందుకు ఆర్పీలు కృషి చేయాలని ఆయన కోరారు. మహిళలకు సమష్టి కృషితో ఋణాలు మంజూరు చేయాలి. సీఎం జగనన్న, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అదే కోరుకుంటున్నారు. మాచర్ల మున్సిపాలిటీలో డ్వాక్రా గ్రూపును అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రయత్నించి స్వచ్ఛభారత్‌ను విజయవంతం చేయాలని కోరారు. సీసీలు రాజశేఖర్, అంజలి, ఆయా వార్డుల ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణే.. సదాపూర్ణే..



పిడుగురాళ్లలోని ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



దాచేపల్లిలో అన్నపూర్ణదేవి అలంకరణలో వాసవీమాత



గాయత్రీ దేవి అలంకరణలో దుర్గిలోని దుర్గామాత



కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ధనలక్ష్మి అలంకరణ



విశేష అలంకరణలో మహాలక్ష్మీ అమ్మవారు

దాచేపల్లి : దేవీ శరన్నవరాత్రుల నేపథ్యంలో మంగళవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. స్థానిక శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలంకరించారు. అదేవిధంగా నడికుడి వ్యవసాయ మార్కెట్‌యార్డు వద్ద ఉన్న శ్రీ కనకదుర్గదేవి ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలంకరించిన అనంతరం ధర్మకర్త పల్లపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

మాచర్ల : పట్టణంలోని వేంచేసియున్న ఆయా అమ్మవారి దేవాలయాలలో మూడవ రోజు మంగళవారం ఆయా అమ్మవార్లను ఆలయ అర్చకులు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. నారసింహినీ దేవి అవతారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మూల విరాట్‌ను అలంకరించారు. శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి ఆలయంలో గాయత్రీ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కోదండ రామాలయంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. 13వ వార్డులోని సాయిబాబా ఆలయంలో లలిత అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. చంద్రవంక బ్రిడ్జి వద్ద ఆదిలక్ష్మి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కేసీపీకి వెళ్ళే రహదారిలో, 7, 13 వార్డులలోని కనకదుర్గమ్మ అమ్మవార్లను, శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలోని అష్టలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. పలు దేవాలయాలలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. పలు చోట్ల గౌరీ వ్రతం, ప్రత్యేక పూజలు చేశారు.

ధనలక్ష్మీదేవిగా కనకదుర్గమ్మ అమ్మవారు

రెంటచింతల: దేవి శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం మండలంలోని పాలువాయి జంక్షన్ వద్ద త్రిశక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీకనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు ధనలక్ష్మీదేవి అలంకారంలో, లక్ష్మీదేవి భూదేవి అలంకారంలో, సరస్వతిదేవి అపర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రూ.1 లక్ష నగదుతో అమ్మవారిని అలంకరించారు. ఉదయం 6 గంటల నుంచే భక్తులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కుంకుమపూజ, హోమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం దాతల సహకారంతో 800 మంది భక్తులకు మహాన్నదానం చేపట్టారు. దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు ఏచూరి సాంబ శివరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సత్రశాలలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో శ్రీ భ్రమరాంబిక అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులచే పూజలు అందుకున్నారు. స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సత్రశాల దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షుడు కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను సర్యవేక్షించారు.

గాయత్రీ దేవిగా దుర్గామాత

దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలోని శ్రీ దుర్గామాత ఆలయంలో దసరా శరన్నవరాత్రులలో మూడో రోజు గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు కపలవాయి శ్రీనివాసరావు మాట్లాడుతూ శరన్నవరాత్రులు తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ శక్తి స్వరూపిణిగా దర్శనం ఉంటుందని తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మంగళగౌరి దేవిగా అమ్మవారు

విజయపురిసౌత్: దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని స్థానిక సి టైపు శ్రీ కనకదుర్గా వెంకటేశ్వర ఆలయంలో అమ్మవారు మంగళగౌరి దేవిగా మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు సాయి ప్రశాంత్ శర్మ ఆధ్వర్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు, అభిషేకం, సహస్రనామ పూజలు జరిపారు. అలాగే మెయిన్‌బజార్‌లోని అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనం ఇచ్చారు. అర్చకులు గుడిపూడి బ్రహ్మాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



బ్రహ్మంగారి దేవస్థానంలోని అమ్మవారు



నారసింహినిగా వాసవి కన్యకా పరమేశ్వరి

ధనలక్ష్మిగా కన్యకా పరమేశ్వరి అమ్మవారు

పిడుగురాళ్ల: పట్టణంలోని జానపాడు రోడ్డులో వేంచేసియున్న కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారు మంగళవారం ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థాన కమిటీ అధ్యక్షులు కొత్త రఘురామయ్య, ప్రధాన కార్యదర్శి మద్దాలి సుబ్బయ్య, కోశాధికారి చిట్టిప్రోలు సాంబశివరావు ఆధ్వర్యంలో అమ్మవారికి రూ. 41 లక్షలతో అలంకరణ నిర్వహించారు.

విశేష అలంకరణలో అమ్మవార్లు

పిడుగురాళ్ల: దసరా శరన్నతరాత్రులను పురస్కరించుకొని పట్టణంలోని పలు దేవాలయాల అమ్మవార్లు పలు రకాల అలంకరణలో మంగళవారం దర్శనమిచ్చారు. పట్టణంలోని భవానీనగర్‌లోని కనక దుర్గ ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణగా, బ్రహ్మంగారి గుడిలో అమ్మవారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే మహాలక్ష్మీ అమ్మవారు గులాబీలతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బోలాలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

గ్రామ గ్రామాన సంక్షేమ వెలుగులు



గుత్తికొండ గ్రామంలో లబ్ధిదారుకు సంక్షేమ కర పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్లరూరల్: జగనన్న సుపరిపాలనలో ప్రజల జీవితాల్లో సంక్షేమ వెలుగులు విరజిమ్ముతున్నాయని గురజాల శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుత్తికొండ గ్రామంలోని సచివాలయం 2 పరిధి ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాసుకు మహిళలు హారతులతో బ్రహ్మరథం పట్టారు. అధికారులు, నాయకులతో కలసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లారు. గత నాలుగున్నర ఏళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. వృద్ధులు, అక్క చెల్లెమ్మలు, యువత చిన్నారులను అప్యాయంగా పలకరించారు.

అర్హతే ప్రామాణికంగా పేదలకు పథకాలు ..

పేద వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రతి ఇంటికి వస్తున్నామని అన్నారు. ఈ రోజు ధైర్యంగా మీ ఇంటికి వస్తున్నామంటే మేము చేసిన అభివృద్ధి, సంక్షేమమే కారణమన్నారు. నేడు జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూరుస్తుందన్నారు. పారదర్శక పాలన అంటే ఇదేనని అలా ప్రతి ఇంటికి సంక్షేమ ఫథకాలు అందించటం వైఎస్సార్ సీపీకే సాధ్యమైందని అన్నారు. సచివాలయ వ్యవస్థతో క్షేత్రస్థాయిలో ప్రజలకు పలు సేవలను అందిస్తూ ఆదరణ పొందుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలని చూడగా నేడు సీఎం వైఎస్ జగన్ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రునిరామిరెడ్డి, నల్లబోలు రామారావు, సర్పంచ్ శ్రీనివాసరావు, వైస్ సర్పంచ్ వాలునాయక్, ఎంపీటీసీలు వెంకట్రావు, వెంకటేశ్వర్లు, గ్రామ కన్వీనర్ సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు బండ్ల రామారావు, రామ కోటేశ్వరరావు, కావూరి రామాంజనేయులు, సాంబశివరావు, మాజీ సర్పంచ్ కుంభా అచ్చయ్య, దావీదు, కో ఆప్షన్ మెంబర్ మస్తాన్‌వలి, మేడుకొండ పిచ్చిరెడ్డి, నల్లబోలు శివకృష్ణ, యలమందా, తోట చిన్నోడు, కొత్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగణేశునిపాడు అభివృద్ధికి రూ. 10.50 కోట్లు

- గత టీడీపీ పాలనలో రూ.50 లక్షలు మాత్రమే అభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కొత్తగణేశునిపాడు గ్రామంలో గత నాలుగున్నర ఏళ్లలో రూ. 10.50 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొత్తగణేశునిపాడు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను సోమవారం రాత్రి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని, కులమతాలు రాజకీయాలకు అతీతంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. గత టీడీపీ పాలనలో గ్రామానికి ఐదేళ్లలో కేవలం రూ.50 లక్షల పనులు మాత్రమే చేపట్టారని, ప్రస్తుతం వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.37 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన, రూ.43 లక్షలతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు చెప్పారు. గ్రామంలో ఆర్బీకే, సచివాలయం, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టామని, సీసీ రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామానికి సుమారు రూ.2.49 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధిని చూసి ప్రజలు వైఎస్సార్ సీపీని ఆదరించి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కుల రాజకీయాలను చూసి ప్రజలు ఓట్లు వేసే రోజులు పోయాయని, వాటికి అతీతంగా నేడు అన్ని గ్రామాల్లో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లుతెలిపారు.మీ గ్రామానికి మంచి చేశారని భావన కలిగితే వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మీరెడ్డి, జెడ్పీటీసీ జువ్వెన బోయిన శివాయాదవ్, మండల యూత్ కన్వీనర్ మద్దు ప్రసాద్, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, గ్రామ ఇన్‌చార్జి రాంబాబు, గ్రామ నాయకులు రత్తయ్య, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మారుమూల తండాల్లోనూ జగనన్న ఆరోగ్య సురక్ష



శిరిగిరిపాడు 2 సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైస్ ఎంపీపీ అలుగుమల్లి



పాలువాయిగేటులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ దాసరి

వెల్దుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మారుమూల ప్రాంతాలైన తండాలలో సైతం నిర్వహించటం సంతోషకరమని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శిరిగిరిపాడు 2 సచివాలయ పరిధిలోని ఎస్సీ కాలనీ బటుకుల పాయ, దావుపల్లి, పాపిరెడ్డికుంట తండా, వజ్రాలపాడు, సేవా నాయక్ తండాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వైస్ ఎంపీపీ అలుగుమల్లి సంజీవరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సీఎం జగన్ ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ శిబిరంలో 453 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 287 మంది మహిళలు, 166 మంది పురుషులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సపారపు లచ్చిరెడ్డి, శిరిగిరిపాడు 1 ఎంపీటీసీ ఈగల అయ్యన్న, శిరిగిరిపాడు 2 ఎంపీటీసీ బోడిబాయి, వజ్రాలపాడు సర్పంచ్ పద్మాబాయి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దిరిశినాల హనిమిరెడ్డి, తహసీల్దార్ కోటేశ్వరరావు, ఎంపీడీఓ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సీమోను, వైద్యాధికారి కౌసిక్, థెరిస్సా, మహతి, ఆశీర్వాదం, శ్రీరామ్, నాగరాజు, నిజాముద్దీన్, వైఎస్సార్ సీపీ నాయకులు రమావత్ బాలునాయక్, లింగాల రాఘవాచారి, ఆర్ బాలునాయక్, ఈఓపీఆర్‌డీ మకట్‌లాల్, ఏఎన్‌ఎంలు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంజినాయక్, వలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

రెంటచింతల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్షతో రాష్ట్ర ప్రజలందరికి ఎంతో మేలు జరుగుతుందని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. మంగళవారం మండలంలోని పాలువాయిగేటు గ్రామంలో ఇన్‌చార్జి సర్పంచ్ చింతా సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె తహసీల్దార్ కె.పుల్లారావుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రజలను సంపూర్ణమైన ఆరోగ్యవంతులుగా చేయడమే సీఎం జగన్ నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికీ వైద్య సహాయం అందచేయనున్నట్లు తెలిపారు. మొత్తం 312 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి తెలిపారు. ఇన్‌చార్జి సర్పంచ్ చింతా సుబ్బారావు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మిసీతారామి రెడ్డి, ఈఓపీఆర్డీ అనంత కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కె.నారాయణ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష చరిత్రాత్మకం

విజయపురిసౌత్: జగనన్న సురక్ష చరిత్రాత్మకమైనదని మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మాచర్ల మండలం పశువేముల గ్రామంలో జగనన్న సురక్ష శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. గర్భిణులకు హెల్త్ కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినీ దేవి, జెడ్పీటీసీ మల్లుస్వామి, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ చైర్మన్ బూడిద సైదులు, బ్రహ్మంనాయక్, ఈవో కోటేశ్వరరావు, తాళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వెస్లీ, శివలీల, కొప్పునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రవీణ్, కంభంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రదీప్, సర్పంచ్ కిన్నెర దేవదానం, గ్రామ పెద్దలు మట్టపల్లి సత్యనారాయణ, పండ్ల మనోజ్, మట్టపల్లి పెద్దనారాయణ, పండ్ల నారాయణ, మట్టపల్లి బ్రహ్మం, మాజీ సర్పంచ్ కర్ర చిన రంగయ్య, మట్టపల్లి మనోహర్, బిచ్చాల సత్యనారాయణ, పండ్ల అంజయ్య, మేరాజోత్ బిల్లునాయక్, కె.చిన్న నాయక్, కె.పర్వతాలు, జబ్బార్ నాయక్, గ్రామ వలంటీర్స్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

పిడుగురాళ్ల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. పట్టణంలోని లెనిన్‌నగర్‌లో అర్బన్ ప్రాథమిక హెల్త్ సెంటర్‌లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. 482 మంది వైద్య సేవలను పొందారు. వీరిలో కంటి పరీక్షలను డాక్టర్ కామాక్షి 112 మందికి చేశారు. అందులో 62 మందికి కళ్లజోళ్లు అవసరమని ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. వైద్య సిబ్బంది ముందుగానే బీపీ, బరువు వంటి పరీక్షలు నిర్వహించి ఓపీ కార్డును అందించి వైద్యుల వద్దకు పంపించారు. వైద్యులు పరిశీలించి అవసరమైన వారికి పలు రకాల పరీక్షలకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో నిర్వహించారు. డాక్టర్‌లు మణికంఠ, అనిల్, చంద్రతేజ, సమీర్ అహ్మద్, కామాక్షిలతోపాటు ఆరోగ్య వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

501 మందికి వైద్య సేవలు

మాచవరం: మండలంలోని వేమవరం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో 501 మందికి వైద్య సేవలు అందించినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి చక్రవర్తి తెలిపారు. పలువురు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, సీజనల్ వ్యాధులకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, జెడ్పీటీసీ శివాయాదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి, ఎంపీడీవో వరప్రసాద్, ఈవోపీఆర్‌డీ వెంగళరావు, గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ కనకరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివారెడ్డి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మెజార్టీ గ్రామాల్లోనూ అభివృద్ధి



గురజాల : తెలుగుదేశం పార్టీకి గత ఎన్నికల్లో మెజారిటీ వచ్చిన గ్రామాల్లో సైతం అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. స్థానిక పంచాయతీ రాజ్ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కులమతాలు, పార్టీలకతీతంగా నవరత్నాలు అందచేయడంతో పాటు అభివృద్ధిని కూడా చేయాలని పిలుపునిచ్చారన్నారు. గతంలో గ్రామంలో టీడీపీ చేసిన అభివృద్ధికి అదనంగా 5 రెట్లు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో సంక్షేమ పథకాలు అందించకుండా కేవలం ఆ పార్టీ వారికే అందించేవారు. కానీ నేడు సీఎం వైఎస్ జగన్ అర్హత ఉంటే చాలు ఇంటి వద్దకే పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీలుగా జంగా కృష్ణమూర్తి, చంద్రగిరి ఏసురత్నంలను శాసన మండలిలో కూర్చోబెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. పట్టణ ప్రజలకు మంచినీటిని అందించే దూబచెరువును సుందరవనంగా మార్చడం జరుగుతుందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయివీరారెడ్డి, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, మార్కెట్ యార్డు చైర్మన్ కె.అంద్రయ్య, నగర పంచాయతీ వైస్ చైర్మన్‌లు షేక్ బడేజానీ, మన్నెం కన్యాకుమారిప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ షేక్ పీర్ అహ్మద్, చలవాది నారాయణ తదితరులున్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

పిడుగురాళ్ల: పట్టణంలోని లెనిన్ నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు మంగళవారం తెలిపారు. గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.

తక్కెళ్లపాడులో తాగునీటి సమస్య పరిష్కారం



పైపులైన్లకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

దాచేపల్లి : మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యను వైఎస్సార్‌సీపీ నాయకులు పరిష్కరించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రొక్లెయిన్‌తో చేస్తున్న క్రమంలో తాగునీటి సరఫరా పైపులైన్లు దెబ్బతిన్నాయి. ఈ సమస్యను గ్రామస్తులు పార్టీ గ్రామ కన్వీనర్ మేడతి నరసింహరావు, ఎంపీటీసీ జంగిలి నరసింహరావు దృష్టికి తీసుకువచ్చారు. మంచి నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పటంతో తక్షణమే స్పందించిన కన్వీనర్ నరసింహరావు పైపులైన్లకు యుద్ధప్రతిపాదికన మరమ్మతులు చేయించారు. ఎక్కడికక్కడ మరమ్మతులు చేసి ట్యాప్‌లు ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా చేశారు. నాలుగు రోజుల తర్వాత తాగునీరు అందటంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తమ గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజలకు సమస్య వస్తే స్పందించాలని ఎమ్మెల్యే కాసు చెప్పటంతో పైపులైన్లకు మరమ్మతులు చేయించి తాగు నీరు అందించామని కన్వీనర్ నరసింహారావు చెప్పారు. గ్రామంలో అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ నాయకులంతా కృషి చేస్తున్నామని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు.

మంచినీటి బోర్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాలలో రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా 8 మంచినీటి బోర్లు, మోటార్ల ఏర్పాటుకు జెడ్పీ నిధుల కోసం ప్రతిపాదనలు(అంచనాలు) పంపినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కొత్తా నరేంద్రా రెడ్డి తెలిపారు. మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే గోలి, రెంటచింతల, మిట్టగుడిపాడు, పాలువాయి, మల్లవరం గ్రామాలలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో జెడ్పీ నిధులతో 9 బోర్లు, మోటార్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క యూనిట్(బోరు, మోటార్) ఏర్పాటుకు రూ.1.80 లక్షలు వ్యయం అయినట్లు తెలిపారు. గ్రామాలలో మంచినీటి ఎద్దడి తీవ్రతను బట్టి బోర్లు వేసి మోటార్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కంది పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

దుర్గి: ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన కంది పంట ఆశాజనకంగా ఉందని రైతులు అధిక దిగుబడి కోసం తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఓ వై అమీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కోలగుట్ల, లక్ష్మీపురం తండాలలో కంది పంట క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. మండల పరిధిలోని 7వేల ఎకరాల్లో కంది పంట సాగు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.7వేలు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కలుపు నివారణకు గొర్రు, గుంటకలను ఉపయోగించి అంతర కృషి సేద్యం చేయాలన్నారు. ఆయా గ్రామాల రైతులు, వీఏఏలు, వీహెచ్ఏలు పాల్గొన్నారు.

అవగాహనతోనే ప్రమాదాల నివారణ



శిక్షణ శిబిరంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న సీఐ పీవీ ఆంజనేయులు

పిడుగురాళ్ల: ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉంటే ప్రమాదాలను నివారించవచ్చునని పిడుగురాళ్ల సీఐ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల ప్రాంగణంలో జరుగుతున్న వార్షిక శిక్షణ–8లో భాగంగా మంగళవారం ఎన్‌సీసీ క్యాడెట్‌లకు ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదని, మైనర్‌లు, తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్ఐ పఠాన్ రబ్బానీ ఖాన్, క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ సీఎస్ సిద్ధూ, సుబేదార్ మేజర్, విజయ మోహితే, ఏఎన్‌వోలు ఇమ్మానియేలురాజు, వెంకటేశ్వరరావు, అజిత్, నాగరాజు, నాగార్జున, పావని తదితరులు ఉన్నారు.

